# GLOBAL TELUGU CHRISTIAN MINISTRIES

## (ప్రపంచ తెలుగు క్రైస్తవ పరిచర్యలు)

తేదీ: జాన్యువరి 2014

**'ఎగ్జెక్యూటివ్ డైరెక్టర్స్ లెటర్'**

**"అయితే వాడు – అయ్యా, నేను దాని చుట్టూ త్రవ్వి, యెరువు వేయుమట్టుకు ఈ సంవత్సరము కూడా ఉండనిమ్ము. అది ఫలించిన సరి; లేని యెడల నరికించివేయుమని అతనితో చెప్పెను." లూకా 13:8,9. (6 నుంచి 9 వరకు చదవండి)**

ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన డియర్ తెలుగు క్రైస్తవ మిత్రులారా,

నూతన సంవత్సర ప్రారంభంలో మిమ్మల్ని కలిసే అవకాశం కలిగినందుకు సంతోషంగా వుంది. సంవత్సరాలు గడచి పోతూండగా దేవుని కృపను మనం ఎక్కువగా అనుభవించగలుగు తున్నామని తెలుస్తోంది. బహుశా మీలో కొంత మంది మీ స్వగ్రామాలకు వెళ్ళి ఉత్సవ కాలాన్ని సంతోషంగా గడిపి వుంటారు. విదేశాల్లో నివసిస్తోన్న వారు చాలాసేపు టెలిఫోన్‌లో మీ రక్త సంబంధులతో గడిపి వుంటారు. ఇవన్నీ మనకు క్రిస్మస్ అనుగ్రహించే ఆనంద అనుభవాలు. అయినా ఇవన్నీ మనకు క్రీస్తు జన్మలో దాగివున్న విమోచనానుభవానికి సరికావని మనం ఎరుగుదుం. అందుచేత బాహ్య ఆనందానికన్నా హృదయంలో ఆనందానికి మనమంతా ప్రాముఖ్యత నిచ్చిన వారమే! క్రిస్మస్, నూతన సంవత్సర ఆనందాలూ, ఆరాధనలూ సమాప్తమైపోయాయి. ఇప్పుడు నూతన సంవత్సరంలో పొందబోయే అనుభవాల గూర్చి మాత్రమే మనం ఆలోచిస్తోన్నాం. ఈ నూతన సంవత్సరం మీ వ్యక్తిగత జీవితాల్లోనూ, ఉద్యోగ, కుటుంబ, సంఘ జీవితాల్లోనూ ఉన్నతమైన అనుభవాలను కలిగించేదిగా ఉండాలని GTCM కాంక్షిస్తోంది. రెండువేల పధ్నాలుగో సంవత్సరం మీ జీవితాల్లో ఎప్పటెప్పటికీ గుర్తుండే ఆత్మీయ అనుభవాలను మీకు అందించాలనీ, మీ సంఘాలు అద్భుతమైన సాక్ష్యాలతో నిండిపోవాలనీ మేం ఆశపడుతోన్నాం. (కొన్ని సంఘాల్లో సాక్ష్యాలకు అవకాశం లేకపోవడం విచారకరమే)! ఏదో ఒక కార్యక్రమం ద్వారా మీలో అనేకుల్ని ఈ సంవత్సరంలో కలవాలని నేను వ్యక్తిగతంగా ఆశిస్తోన్నాను. అవకాశం కొరకు ప్రార్థిద్దాం!

ముగించే ముందు ఒక్క మాట: గత సంవత్సరంలో హేపీ న్యూ ఇయర్ అని మనం గ్రీట్ చేసిన కొందరు సన్నిహితులు 2014 న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలియజేయడానికి ఇక లేరేమో. వారికన్నా మనం గొప్పవారమేమీ కాదు గానీ, జీవించి వున్నా మంటే కేవలం ప్రభువు ప్రత్యేకమైన కృప వల్లనేనని గుర్తిద్దాం. పై వాక్యాన్ని గమనిస్తే మనం గ్రేస్ పిరియడ్ లో వున్నామని తెలుస్తోంది. అనగా కృపా కాలం. కృపా కాలం ఏ క్షణమైన ముగిసి పోవచ్చు. ఒక వేళ రెండువేల పధ్నాలుగే నా, నీ జీవితంలో కృపాకాలాంతమైతే! మనల్ను మనం సరిచేసుకొందాం. ప్రభువైన యేసూ, రమ్ము అని చెప్పగలుగుదాం. నిత్యత్వ నిరీక్షణానందంతో 2014 లో జీవిద్దాం. జీటీసీయం విషెస్ యు ఎ వెరీ బ్లెస్సెడ్ న్యూ ఇయర్.

**ఈ మాసం గ్రాసం:** **యెషయా: 'కన్యక గర్భవతియై కుమారుని కనును' (BC 742) 7:14**

**దూత: "తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును." మత్తయి 1:21**

జనవరి నెలలో క్రిస్మస్ గూర్చి మాట్లాడుతోన్నారేమిటి అని ఆశ్చర్య పోతూన్నారా? కంగారు పడకండి. నేను క్రిస్మస్ గూర్చి కాదు. మన గూర్చి, మన సంఘాల గూర్చే మాట్లాడ దలచుకొన్నాను. నా ఆశ ఏమంటే – పుడితే బిడ్డలు కన్యకలకే పుట్టాలి. పురుష ప్రమేయంతో పుట్టే బిడ్డలు రక్షణ ప్రక్రియలో ఎవరికీ ప్రయోజనకరం కాదు అని ఈ వాక్యం ద్వారా నేను గ్రహిస్తోన్నాను. యేసు జన్మించే వరకు కన్యకకు బిడ్డలు పుట్టడం సంభవించ లేదు. ఈ కోవలో క్రీస్తే ప్రధముడు. కన్యకు పుట్టాడు గనుకనే మనందర్నీ రక్షించ గలిగాడు. ఈ కాలంలో ఎదుగుతోన్న కన్యక క్రీస్తుకు వధువైన "సంఘం". మన సంఘాలన్నీ కన్యకలే. ఈ వధువైన కన్యకల ప్రధమ కర్తవ్యం పిల్లల్ని కనడం. అనగా పాపుల రక్షణ. యోహాను: "తన్ను ఎందరంగీకరించిరో వారికందరికీ, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను"(1:12). మానవ రూపియైన కన్యకు జన్మించిన వాడు పాపముల నుండి రక్షించగలిగితే, సంఘరూపియైన కన్యకు జన్మించిన వాడు పాపులను రక్షించే క్రీస్తు దగ్గరకు నడిపించగలడు. మన కాలంలో సంఘానికి ఈ అవగాహన లేకనే బిడ్డలను కనడానికి బదులు సమకూర్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. పురిటినొప్పులు పడడానికి ఇష్టపడడం లేదు. ఎక్కడో ఏ కన్యకో (సంఘానికో) పుట్టిన బిడ్డలను అనేక ఆకర్షణలతో సమకూర్చుకొని డంబాలు పలుకుతోంది. ఇది బహు శోచనీయం. ఇది సాతాను ఎత్తుగడ. కన్నతల్లి బిడ్డల కొరకు ప్రాణాలిస్తుంది. కన్నతల్లి కాకపోతే తోడేలు వచ్చుట చూచి బిడ్డలను విడిచి పారిపోతోందని యోహాను చెబుతోన్నాడు (10:12). ఈ వాక్యాల మీద అనేక ప్రసంగాలు చేస్తోన్నాం కదా! కానీ అసలు పాయింట్ మనకర్థం కావడం లేదు. వేయి గొర్రెలను నా వెనక త్రిప్పుకొని పరలోకానికి తీసుకు వెళ్ళక పోవడం కన్నా నా వెంటనున్న (దేవుడు అప్పగించిన) పది గొర్రెలనూ నిత్యత్వం లోనికి తీసుకు వెళ్ళడమే గొప్ప (10:2–3). కొన్ని దేశాల్లోనూ, కొన్ని ప్రదేశాల్లోనూ బిడ్డలను కనడానికి అవకాశం లేదు. అలాంటి చోట్ల పరిస్థితి వేరు. సంఘాలు సమకూడినవే అయినప్పటికీ తరువాతి కర్తవ్యం మాత్రం బిడ్డలను కనడమే. కాలమంతా సమీకరించుకోవడ మేనైతే అది క్రీస్తు మెచ్చే సంఘం కాదు.

సంఘమా, మరియ యోసేపుకు ప్రధానం చేయబడినట్టే నీవు క్రీస్తుకు ప్రధానం చేయబడిన కన్యకవు. మరియకు పరిశుద్ధాత్మ వలన గర్భము కలిగినట్లు నీకూ సంభవించాలి. పరిశుద్ధాత్మ వలన గర్భం కలగాలంటే దానికి అర్హత పరిశుద్ధతే! బిడ్డలు కలిగిన వారు ఆ బిడ్డల సంరక్షణ కొరకు ఒక ఇల్లు సంపాదించుకోవాలి. ఇల్లు సంపాదించుకొంటే బిడ్డలు ఆటోమేటిక్ గా కలుగుతారనుకోవడం తల్లిదండ్రులు లక్షణం

కాకూడదు. (పాఠకులు గ్రహించగలరు) మొదట నా రాజ్యమును, నా నీతిని వెదకండి. ఆ తరువాత అవన్నీ మీకనుగ్రహింప బడతాయనేది వాక్యానుసారమైన లక్షణం (మత్తయి 6:3).

**జి.టి.సి.యం. అభ్యర్థన:**

1. అనేక డినామినేషన్స్, ఫెలోషిప్స్ గా నున్న క్రైస్తవ సంఘాల ఐకమత్యం, ఆత్మీయ అభివృద్ధి కొరకు ఆశపడే సంఘాలను, నాయకులను మాకు పరిచయం చేయండి. వారిని సంప్రదిస్తాం. సహకరిస్తాం.

2. మీ మీ సంఘాల్లో, సమాజాల్లో, పట్టణాల్లో సెమినార్స్ కావాలనుకొన్న వారు మమ్ములను సంప్రదించండి.

3. ఆయా రాష్ట్రాల్లో, దేశ విదేశాల్లో విస్తరించివున్న తెలుగు క్రైస్తవుల అడ్రస్ లు, ఫోన్ నంబర్స్, ఇ మెయిల్ ఐడీస్ మాకు పంపండి. వారిని కూడా పరిచయం చేసుకొంటాం. వారి కొరకూ ప్రార్థిస్తాం.

**జి.టి.సి.యం. ప్రార్థనాంశాలు:**

★ తెలంగాణ, రాయలసీమ ప్రాంతానికి ఒక రీజనల్ డైరెక్టర్‌ను నియమించాం. త్వరలోనే వివరాలు మీకు తెలియజేస్తాం.

★ అనేకమంది నెక్స్ట్ డబ్ల్యుటీసీ ఎప్పుడు, ఎక్కడ అని ఫోన్ చేసి అడుగుతోన్నారు. రెండు సంవత్సరాలకోసారి జరప తలపెట్టిన డబ్ల్యు.టి.సి.యస్. ఈ సంవత్సరం రెండు చోట్ల జరపాలని ఆశపడుతోన్నాం. వివరాలు ముందుగానే తెలియజేస్తాం. ప్రార్థించండి.

★ జి.టి.సి.యం. వ్యవస్థాపకులు అపో.డా. లివింగ్‌స్టన్ గద్దె, డా. డేవిడ్ చిగురుపాటి. డా.జోసఫ్ పాతూరి గార్ల కొరకూ, ట్రస్టీల కొరకూ, ఆఫీసు సిబ్బంది కొరకూ ప్రార్థించండి.

★ ఈ సంవత్సరంలో అనేక ప్రయాణాలు చేయవలసిన నా కొరకూ ప్రార్థించండి.

## శుభవార్త

జి.ఆర్.క్రో గారి **'పవిత్ర గ్రంథ వ్యాఖ్యానం'** 5000 కాపీలు ఒక్క సంవత్సరంలోనే అమ్ముడైపోయాయి. అనేక మంది నుండి మేము పొందిన స్పందనను బట్టి మరలా 4000 కాపీలు అచ్చొత్తించగలిగాం. కావలసిన వారు వెంటనే జీటీసీయం ఆఫీసును సంప్రదించి మీ కాపీలు బుక్ చేసుకోండి.

**కాపీ విడి ప్రతి–** (జాన్యువరి 2014 నుండి) రూ. 275.00 బల్క్ ఆర్డర్ (పది ఆపైన) రూ. 225.00

**జీటీసీయం ఆఫీసులో లభ్యమౌతోన్న యితర గ్రంథాలు:**

డా.జోసఫ్ పాతూరి గారి రచన: 'క్రైస్తవ వేదాంత శాస్త్రము' (బైబిల్ మూల సిద్ధాంతాలు) ముఖ వెల రూ. 40.00

జీటీసియం మీకు అందజేస్తోన్న వెల విడి ప్రతి రూ. 25.00

[డియర్ బుక్ స్టోర్స్ మేనేజర్స్, దైవగ్రంథ అధ్యయనంలో అనేకులు మేలుపొందాలనే ఆశతో ఈ గ్రంథాన్ని కేవలం ప్రింట్ కాస్ట్‌కే మీకు అందజేస్తూన్నాం. దయచేసి ఈ గ్రంథాన్ని రూ. 300 కు మించి విక్రయించ రాదని మనవి.]

తెలుగు సంఘ చరిత్రపై 80 పేజీల పాఠ్యాంశాలు కలిగిన **WTCS** 2012 సావనీర్ &

**WTCS** 2012 సెమినార్స్ & ఫోరమ్స్ నోట్స్ (అన్నీ కలిపి) రూ. 50.00

కావలసినవారు ఈ నంబర్సుకు కాల్ చేయండి: 0866 – 2555687, 98660 83001

వచ్చే నెలలో మరోమారు కలసికొనే వరకు ఒకరి నిమిత్తం ఒకరం ప్రార్థించుకొందాం.

*క్రీస్తులో మీ సహదాసుడు.*

**ప్రియనాథ్ రూఫస్**

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

ఫోన్స్: 09494908413, 09397904895, ఇమెయిల్:rufus1410@gmail.com

జి.టి.సి.యం. అడ్రస్: 11–115, చాపరాల వారి వీధి, అశోక్ నగర్, విజయవాడ 520007, ఫోన్స్: 0866–2555687,98660 83001